క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహానికి వినతి



సుభాష్‌నగర్: అర్హులైన నిరుపేదలకు దళిత బంధు ఇవ్వాలని శుక్రవారం భారతీయ జనతా ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో నగరంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు శివ ప్రసాద్, న్యాలం రాజు, కుమార్, సందీప్, బాలకృష్ణ, గడ్డం రాజు, సంజీవ్, శిల శ్రీనివాస్, కిషోర్, నారాయణ, శ్రీనివాస్, ఆకాష్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి



సిరికొండ: మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని యూనియన్ నాయకులు ఎర్రన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయ ఆవరణలో కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 10వ రోజుకు చేరింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భోజన బిల్లులు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నిధులు విడుదల చేయాలన్నారు.

ఎంఈవోలను నియమించాలి

సుభాష్‌నగర్: జిల్లావ్యాప్తంగా మండలానికో ఎంఈవోను నియమించాలని లంబాడా స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ఎస్ఓ) జిల్లా అధ్యక్షుడు జీవన్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఒక ఎంఈవోకు ఒకే మండలం అప్పగించాలని, ఒక్కొక్కరికి ఐదారు మండలాలు అప్పగించడం సరికాదన్నారు. ఇన్‌చార్జిలతో బడుల పర్యవేక్షణ కరువవుతోందని, వెంటనే ఎంఈవోలను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి సాయికృష్ణ ఉన్నారు.

రైస్‌మిల్లుల్లో తనిఖీలు


సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో రైస్‌మిల్లుల్లో పౌరసరఫరాలశాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీస్ టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. యాసంగి సీజన్‌లో మిల్లులకు అలాట్ చేసిన ధాన్యంలో ఎంత మిల్లింగ్ చేశారు. మిల్లింగ్ చేసిన బియ్యం ఎఫ్‌సీఐకి సరఫరా చేశారా లేదా అనే విషయాలను పరిశీలించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. బియ్యం పట్టగా మిగిలిన ధాన్యం స్టాకు ఉందా లేదా పరిశీలించినట్లు ఆయన తెలిపారు. సీఎంఆర్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. పౌరసరఫరాల శాఖ ఓఎస్డీ శ్రీధర్‌రెడ్డి, బోధన్, ఎడపల్లి డీటీలు నిఖిల్‌రాజ్, అశ్వక్ హైమద్ పాల్గొన్నారు.

అనాథ వృద్ధుడికి సపర్యలు




నిజామాబాద్‌నాగారం: రోడ్డుపై నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ అనాథ వృద్ధుడికి(65) ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సమితి చేయూత అందించింది. సదరు వృద్ధుడిని స్థానికులు శుక్రవారం గమనించి సేవా సమితికి సమాచారం అందించారు. వెంటనే వారు చేరుకొని ఒకటవ టౌన్ ఎస్సై ఉదయ్‌కి సమాచారం అందించి, వృద్ధుడికి సపర్యలు చేసి, అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, భాస్కర్, విఘ్నేష్ , కార్తిక్ తదితరులున్నారు.

అవయవ దానంపై అవగాహన



నిజామాబాద్ సిటీ: నాగారం ప్రభుత్వ డైట్ కళాశాలలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్గాన్ డొనేషన్ అసోసియేషన్ అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి మాట్లాడుతూ.. అవయవ దానం గొప్ప విషయమని మనిషి మరణించాక కూడా అవయవ దానం చేయటం వల్ల జీవించి ఉంటారని అన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటేశ్వర రావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు విజయ్‌కాంత్‌రావు, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ధర్పల్లి: మండలంలోని గుడితండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఉప సర్పంచ్ నరేందర్, నాయకులు హనుమంత్ రెడ్డి, బాలు, స్వామి పాల్గొన్నారు.





బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వస్తున్న టీఎన్జీవోస్ నాయకులు, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు

అమ్మవారికి భక్తితో బోనం

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..

- హాజరైన అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా, మేయర్ దండు నీతూకిరణ్

సుభాష్‌నగర్ : నగరంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నవదుర్గా మాతాదేవి అమ్మవారి బోనాల కార్యక్రమాన్ని శుక్రవారం వైభవోపేతంగా నిర్వహించారు. పాత కలెక్టరేట్ మైదానం నుంచి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ దంపతులు, టీఎస్‌డబ్ల్యూసీడీసీ చైర్‌పర్సన్ ఆకుల లలిత, ఉమెన్ కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి, మహిళా ఉద్యోగులు బోనాలతో ఊరేగింపుగా వచ్చారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించారు. డప్పు వాయిద్యాలు, పోతరాజులు, శివసత్తుల విన్యాసాలు భక్తులను అలరించాయి. పాత కలెక్టరేట్ ప్రాంగణమంతా పండుగ వాతావరణం కనిపించింది. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, మేయర్ దండు నీతూకిరణ్‌తో పాటు కార్పొరేటర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ, నాయకులు, కార్పొరేటర్లతోపాటు నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ప్రశాంత్‌కుమార్, టీఎస్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్, టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు అమృత్ కుమార్, చిట్టి నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఉమాకిరణ్, పెద్దసంఖ్యలో ఉద్యోగులు, మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ అమ్మవారికి ఎనిమిదేళ్లుగా నిరంతరాయంగా బోనాలు సమర్పిస్తున్నామన్నారు.





బోనంతో ఆకుల లలిత, డా.ప్రతిమారాజ్



సూదం లక్ష్మి



బోనంతో మహిళ నృత్యం



బోనాల ముందు పోతురాజుల విన్యాసాలు



ఆలయంలో పూజలు చేస్తున్న టీఎన్జీవోఎస్ నాయకులు, ఉద్యోగులు

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె





మోపాల్‌లో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు.. సిరికొండ మండల కేంద్రంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజు కొనసాగింది. సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్‌చేశారు. లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ధర్మానంద్, శ్రీనివాస్, మహిపాల్, భూలక్ష్మి, రాజమణి, పోశెట్టి పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన

సిరికొండ: మండలకేంద్రంలో సమ్మెలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు శుక్రవారం మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. కార్మికులకు న్యూడెమోక్రసీ నాయకులు బాలయ్య, కారల్‌మార్క్స్ సంఘీభావం తెలిపారు.

సంక్షిప్తం


పెండింగ్ బిల్లుల చెల్లింపు

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లింపులు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 8వ తరగతి వరకు రూ.98,62,000, 9 నుంచి 10వ తరగతి వరకు రూ.89,64900, కోడిగుడ్ల ఖర్చు రూ.1,16,20,216 రూపాయలను చెల్లింపులు చేసినట్లు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ


నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పీఆర్టీయూ కార్యాలయంలో శుక్రవారం పాత పెన్షన్ సాధ న కోసం చేపట్టిన సంకల్ప యాత్ర పోస్టర్ల సంఘ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం జి ల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పాత పెన్షన్ సాధనకు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్నామని తెలిపారు. నాయకులు వెంకటేశ్వర్‌గౌడ్ లక్ష్మణ్, శంకర్, గోపాల్, విక్రమ్‌సింగ్ ఉన్నారు.

ఉత్తమ విద్యార్థికి సన్మానం



జక్రాన్‌పల్లి: పడకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చరణ్ ఇటీవల ఎస్సెస్సీలో పాఠశాల టాపర్‌గా నిలిచాడు. దీంతో శుక్రవారం గోర్తి ఈశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థికి రూ.10వేల నగదు బహుమతిని అందజేశారు. ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి, ఉషాబాల, పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

దంతవైద్యశిబిరం



ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం డా.శ్రీనునాయక్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

అనారోగ్యంతో మున్సిపల్ కార్మికుడి మృతి


మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ఔట్‌సోర్సింగ్ కార్మికుడు చిలుక బాబు (25) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. బాబు ఐదారేళ్లుగా పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బాబు మృతి విషయం తెలుసుకున్న తోటి కార్మికులు, అధికారులు, స్థానిక కార్పొరేటర్ సందగిరి సౌజన్య రాజశేఖర్‌రెడ్డి కన్నీటి వీడ్కోలు పలికారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ప్రారంభించారు. సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీపీ రమేష్ నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ సంబరి మోహన్, వైస్ ఎంపీపీ అంజయ్య, దాసు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన పనులకు శంకుస్థాపన



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలో రజక సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి శుక్రవారం జెడ్పీటీసీ సుమలత గోపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ అంకాల గంగాధర్, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్, ఉపసర్పంచ్ ఒంటెల శంకర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఉమాపతి, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బర్కత్‌పుర ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యాధికారి, వైద్య సిబ్బంది, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారిని ఆస్పత్రికి రిఫర్ చేస్తామని అధికారులు తెలిపారు.

గుండారం బడికి కథాకార్డులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం ఉన్నత పాఠశాల గ్రంథాలయానికీ, పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, కవి, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు 200 కథాకార్డులు, కథలు, పద్యాల పుస్తకాలను బహూకరించారు. హెచ్ఎం అహల్య, ఇందిర, విజయలక్ష్మి ఉన్నారు.

సమాచారం

• నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలో నెలవారీ విద్యుత్ మరమ్మతుల సందర్భంగా నేడు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నగర ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. నగరంలోని పవర్‌హౌస్, తిలక్‌గార్డెన్, వినాయక్ నగర్, బోర్గం, దుబ్బ, ముబారక్‌నగర్, సుభాష్‌నగర్, న్యూ కలెక్టరేట్ ఆఫీస్ సబ్‌స్టేషన్‌లల్లో మరమ్మతులు ఉంటాయన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

'బస్‌యాత్ర'కు ఘన స్వాగతం



డిచ్‌పల్లి: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన యువ పోరాట బస్ యాత్రకు శుక్రవారం సాయంత్రం డిచ్‌పల్లి నాగ్‌పూర్ గేట్ వద్ద కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రూరల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపి, జిల్లా అధ్యక్షుడు విక్కీయాదవ్, జిల్లా కిసాన్‌ఖేత్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, డిచ్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, శ్రీనివాస్, వాసుబాబు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం



అంబాల రవీంధర్

ఖలీల్‌వాడి: నగరంలోని గాయత్రినగర్‌కు చెందిన అంబాల రవీందర్(37) అదృశ్యం అయినట్లు ఎస్సై సందీప్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 6న ఇంటి నుంచి వెళ్లిన రవీందర్ ఇప్పటికీ రాలేదు. కుటుంబసభ్యులు ఎంత వెతికినా అతడి ఆచూకీ లభించలేదు. దీంతో అతడి తల్లి పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఖలీల్‌వాడి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వారి సమ్మెకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పూర్తి మద్దతు తెలుపుతుందని జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, డివిజన్ కార్యదర్శి వేల్పూర్ భూమయ్య తెలిపారు. నగరంలోని కోటగల్లిలో గల నీలం రాంచంద్రయ్యభవన్‌లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేల జీతాలు పెంచుకున్నట్లే కార్మికుల జీతాలు పెంచాలన్నారు. నాయకులు నీలం సాయిబాబా, ఎర్రన్న, చిన్నాన్న, వనమల సత్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పరిష్కార వేదికకు స్పందన కరువు

నిజామాబాద్ సిటీ : రూరల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించి విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఏర్పాటు చేసిన పరిష్కార వేదికకు స్పందన కరువైంది. శుక్రవారం రూరల్ మండలం సారంగపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిజామాబాద్ రూరల్, మోపాల్, జక్రాన్‌పల్లి, బర్దిపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక ఏర్పాటు చేయగా వినియోగదారులు ఎక్కువమంది రాలేదు. గుండారం నుంచి జమీల్ అనే వ్యక్తి తన క్రషింగ్ మిల్లుకు విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య, మెంబర్లు అశోక్‌కుమార్, కిషన్, భూమారెడ్డి, డీఈ ఉత్తమ్, ఏడీఈ బాలేష్‌కుమార్, ఏఈలు తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నిజామాబాద్‌నాగారం: నగరంలో ప్రతి డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశామని అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని 38, 43వ డివిజన్‌లలో శుక్రవారం ఆయన సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రెయినేజీ పనులను భూమిపూజ చేశారు. అలాగే ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రతి డివిజన్‌కి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సాధ్యమైనంత త్వరలో పనులను పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. అనంతరం నగరంలో ఎమ్మెల్యే ఎలక్ట్రిక్ వాహనంపై పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి తారకరామారావు నగరంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా పనులను అధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. మేయర్ నీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రా, మున్సిపల్ అధికారులు సాగర్, మురళి మోహన్, రషీద్, ప్రవీణ్, కార్పొరేటర్లు గడుగు రోహిత్, గోపిడి స్రవంతిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు దారం సాయిలు, బీఆర్ఎస్ నాయకులు సహదేవ్, ఎర్రం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ధన్‌పాల్ ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: నగరంలోని పలు ఆలయాల్లో శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 350 ఘటాలతో అమ్మవారికి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి, వాసవీమాత ఆలయంలో జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పాత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. 40వ డివిజన్ గౌతంనగర్‌లో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని ప్రార్థించారు. వివిధ సంఘాల ప్రతినిధులు కొండా వీరశేఖర్, కస్ప సంపత్, రవికుమార్, రవి, శ్రీనివాస్, మారుతి, ఆగమయ్య, సతీష్, సంతోష్, ప్రతాప్, చందు, పంచరెడ్డి లింగం, లక్ష్మీనారాయణ, వినోద్ ఉన్నారు.

టీఆర్‌టీ, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న అభ్యర్థులు

సుభాష్‌నగర్: ప్రభుత్వం వెంటనే టీఆర్‌టీ, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డీఈడీ, బీఈడీ నిరుద్యోగ అభ్యర్థుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. 2022 మార్చిలో అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ 12వేల ఉపాధ్యాయుల ఖాళీల గురించి ప్రస్తావించారని గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. గతేడాది జూన్ 12న టెట్ నిర్వహించారని, టీఆర్‌టీ, డీఎస్సీ ఇంతవరకూ నిర్వహించకపోవడం వల్ల దాదాపు 4లక్షల మంది అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. లేదంటనే ఈనెల 18న రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. వీరి ధర్నాకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు మద్దతు పలికారు. సంఘ నాయకులు సాయి, దత్తు, మహేష్, మౌన శ్రీ, జ్యోతి, స్వప్న, కృష్ణవేణి, సమీర, సుధాకర్, రవి, శ్రీకాంత్, రాము పాల్గొన్నారు.

నాగారం అడవిలో దోపిడీ!

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని నాగారం నుంచి నీరడికొండ హనుమాన్ మందిరానికి వెళ్లే భక్తులను గుర్తుతెలియని దుండగులు బెదిరింపులకు పాల్పడి చోరీ చేసినట్లు అలస్యంగా తెలిసింది. 15 రోజుల క్రితం ఓ వ్యాపారి నీరడిహనుమాన్ గుడికి వెళ్లివస్తున్న సమయంలో కొంత మంది బైక్ వస్తున్న ఒకరిని ఆపి కత్తులతో బెదిరించి సమీపంలోని అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి అతని వద్ద ఉన్న డబ్బులు, బంగారం తీసుకున్నట్లు తెలుస్తోంది. దొంగలు ఈ విషయం బయట ఎవరికైనా చెబితే చంపివేస్తామని బెదిరించినట్లు తెలిసింది. దొంగల గ్యాంగ్ ఒంటరిగా బైక్‌లపై వెళుతున్న వారిని దోచుకుంటున్నట్లు తెలుస్తోంది. పోలీసులు నీరడికొండ హనుమాన్ ఆలయానికి వెళ్లే మార్గంలో నిఘా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత

ఖలీల్‌వాడి: నగరంలో సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న ఇద్దరికి శుక్రవారం ఎస్సైలు సందీప్, తిరుపతిలు సదరు ఫోన్లను గుర్తించి, అందజేశారు. సీఈఐఆర్ ద్వారా బాధితులు ఫిర్యాదు చేయడంతో ఫోన్‌లను గుర్తించి వాటిని, అందజేసినట్లు పోలీసులు ఈసందర్భంగా తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,100	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,332		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సేడ్	240
		లైవ్	200
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	120	150	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	50	70	దోసకాయ	15	30
దొండకాయ	30	60	ఆలుగడ్డ	17	30
బీన్సు	100	120	గోబి గడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబి పువ్వు	60	80
వంకాయ	20	40	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	60	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	40	60			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బేబి-2023 (తెలుగు)-10.30.4.20. 10.20 సామజవరగమన(తెలుగు)-1.35. 7.30
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-10.20. 4.25 నాయకుడు(తెలుగు)-1.25 .7.30 రంగబలి(తెలుగు)-10.35
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.20.4.30. 7.35 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.25 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బేబి(తెలుగు)-11.05 6.10 9.45 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-2.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) - 12.00. 3.30. 7.00. 10.30
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.05. 6.55 ఇన్సిడియోస్(ఇంగ్లీష్)-1.30 రంగబలి(తెలుగు)-4.00 నాయకుడు(తెలుగు)-10.20
స్క్రీన్-4	బోగాన్(తెలుగు)-10.05 సామజవరగమన(తెలుగు)-1.05 నాయకుడు(తెలుగు)-4.05 రంగబలి(తెలుగు)- 4.20 భారతీయ ది(తెలుగు)-10.15
దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)
లలితామహల్	నాయకుడు(తెలుగు)
విజయ్	బేబి